శ్రీసచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కీ జై॥
సద్గురు శ్రీసాయినాథుని శరత్‌బాబూజీకీ జై॥

## సాయి రహమ్

సాయి రహమ్ నజర్ కరనా, బచ్చోంకా పాలన కరనా ॥సాయి॥
జానా తుమనే జగత్పసారా, సబ్‌హీ ఝూట్ జమానా ॥సాయి॥
మై అంధాహూఁ బందా ఆపకా, ముఝుసే పథ్ దిఖలానా ॥సాయి॥
దాసగణు కహే అబ్ క్యా బోలూ, థక్ గయి మేరీ రసనా ॥సాయి॥

**భావము:** ఓ సాయినాథా! ఎల్లప్పుడు నీ కృపాదృష్టి మాపై ఉంచి మీ పిల్లలమైన మమ్ము పాలించు. మాకే సత్యం తెలిసి ఉంటే ఈ విశ్వమంతా వ్యాపించియున్నది నీవేనని కనుగొనేవారము. నీవు తప్ప కనిపించే ఏ ఇతరమైనా భ్రమే. నేను అంధుడను అయినా నీవాడను. నాకు జ్ఞానదృష్టిని ప్రసాదించు! నీ లీలలను కీర్తించి, కీర్తించి అలసిన నా గొంతు మూగబోయింది. మరేమని మాట్లాడను? అంటున్నాడు నీ సేవకుడైన దాసగణు.

## రహమ్ నజర్‌కరో

రహమ్ నజర్ కరో అబ్ మోరే సాయీ
తుమబిన నహీ ముఝే మా బాప్ భాయీ ॥రహమ్॥
మై అంధాహూఁ, బందా తుమ్హారా
మైనా జానూ అల్లా ఇలాహీ ॥రహమ్॥
ఖాలీ జమానా మైనే గమాయా
సాథీ ఆఖిర్‌కా తుమబినకోయీ ॥రహమ్॥
అపనే మస్‌జిద్‌కా ఝూడూ గణూ హై
మాలిక్ హమారే తుమ బాబాసాయి ॥రహమ్॥

**భావము:** సాయినాథా! నీ కృపాదృష్టిని దయతో నాపై వర్షించు. నీవు తప్ప నాకు తల్లి, తండ్రి, సోదరులు ఎవ్వరునూ లేరు. నేను అంధుడను, అయినా నీ బానిసను. అల్లాయే సర్వం అనే సత్యాన్ని తెలియనివాడను. నేను దేశమంతా వెతికినా నీవు తప్ప నాకు శాశ్వత జీవిత సహచరులెవ్వరూ కనిపించలేదు. ఓ బాబా సాయి, నీవు నా యజమానివి. నేను నీ మసీదునూడ్చే చీపురును.